Registered No. HSE/49. [Price : Rs.1.00 Paise

A. P. LEGISLATURE LIBRARY VELAGAPUDI

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 9] AMARAVATI, TUESDAY, 16th JUNE 2020.

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 16th June, 2020.

## L. A. BILL No. 9 of 2020.

**A BILL FURTHER TO AMEND THE MUNICIPAL CORPORATIONS ACT, 1955 AND THE ANDHRA PRADESH MUNICIPALITIES ACT, 1965 .**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy-First Year of the Republic of India as follows,-

Short title and commencement

**1.** (1) This Act may be called the Andhra Pradesh Municipal Laws (Amendment) Act, 2020.

(2) It shall be deemed to have come into force on and from the 2nd March, 2020.

Amendment of Act II of 1956.

**2.** In the Municipal Corporations Act, 1955,-

(1) to section 20-A, the following proviso shall be added, namely,-

"Provided that such convicted person shall cease to hold office in case he is already elected.".

(2) in section 23, in sub-section (1), after clause(b),the following clause shall be inserted, namely,-

"(bb) Notwithstanding any other provisions in this Act, if the Member of the Ward fails in performing the functions or discharging the duties provided in the Act and omitted or refused to carry out the orders of the Government."

(3) in section 33, for clauses (a), (b), (c) and (d), the following shall be substituted, namely,-

" (a) the last date for making nominations, which shall be not earlier than the third day and not later than the sixth day after the date of publication of the first mentioned notification under this section whether or not it is a public holiday;

(b) the date for the scrutiny of nominations shall be the day immediately following the last date for making nominations whether or not it is a public holiday;

(c) the last date for the withdrawal of candidatures shall be not earlier than the second day after the date for the scrutiny of nominations whether or not it is a public holiday; and

(d) the date or dates on which a poll shall, if necessary, be taken which or the first of which shall be a date not earlier than the seventh day after the last date for the withdrawal of candidatures.".

(4) in section 40, in sub-section (1), the existing proviso shall be omitted.

(5) in section 88, after clause (c), the following proviso shall be inserted, namely, -

"Provided that if the Mayor of the Corporation fails to convene two meetings of the General Body consecutively within a period of six months from the date of last meeting held, the Government may by notification in Andhra Pradesh Gazette remove the Mayor who in his/her opinion wilfully omits to convene the General Body Meeting after giving reasonable opportunity for his/her explanation.".

(6) after section 117, the following new sections shall be added, namely,-

"117-A. Functions of the Mayor of the Corporation:

Notwithstanding any other provisions in this Act, the Mayor of the Corporation shall perform the following functions :-

(a) maintain proper sanitation, water supply, street lighting and scientific process & disposal of solid and liquid wastes.

(b) ensure 100% Households and commercial establishments in the Corporation segregate the waste and handover to person/ agency authorised by the Corporation.

(c) ensure 100% removal of encroachments on Government/ Municipal lands in the Corporation.

(d) ensure no unauthorised constructions in the Corporation.

(e) develop and maintenance of Parks and play grounds.

(f) ensure construction of Rain Water Harvesting Structures in the Corporation.

(g) ensure proper tree plantation, survival and maintain Green coverage in the Corporation.

117-B. Functions of the Ward Member of the Corporation:

Notwithstanding any other provisions in this Act, the Ward Member shall perform the following functions in the Ward:-

(a) maintain proper sanitation, water supply and street lighting.

(b) ensure 100% Households and commercial establishments in the ward segregate the waste and handover to person/agency authorised by the Corporation.

(c) ensure 100% removal of encroachments on Government/ Municipal lands in the Corporation ward.

(d) ensure no unauthorised constructions in the ward.

(e) develop and maintenance of Parks and play grounds.

(f) ensure construction of Rain Water Harvesting Structures in the ward.

(g) ensure proper tree plantation, survival and maintain Green coverage in the ward.".

(7) in section 607, for the words "three months and with fine", the following shall be substituted, namely,-

"three years and with fine which may be extended up to Rupees twenty five thousand.".

Amendment of Act 6 of 1965.

3. In the Andhra Pradesh Municipalities Act, 1965,-

(1) to section 15-A, the following proviso shall be added namely,-

"Provided that such convicted person shall cease to hold office in case he is already elected.".

(2) in section 16, in sub-section (1), after clause(aa),the following clause shall be inserted, namely,-

"(aaa).Notwithstanding any other provisions in this Act, if the Ward Member of the ward fails in performing the functions or discharging the duties provided in the Act and omitted or refused to carry out the orders of the Government."

(3) in section 47, in sub-section (1), after clause(d), the following clause shall be added, namely,-

"(e). Notwithstanding any other provisions in this Act, the Chairperson shall perform the following functions in the Municipality-

(i) maintain proper sanitation, water supply, street lighting and scientific process & disposal of solid and liquid wastes.

(ii) ensure 100% Households and commercial establishments in the Corporation segregate the waste and handover to person/agency authorised by the Municipality.

(iii) ensure 100% removal of encroachments on Government/Municipal lands in the Municipality .

(iv) ensure no unauthorised constructions in the Municipality.

(v) develop and maintain Parks and play grounds in the Municipality.

(vi) ensure construction of Rain Water Harvesting Structures in the Municipality.

(vii) ensure proper tree plantation, survival and maintain Green coverage in the Municipality.

(4) in section 53, after sub-section (3), the following new sub-section shall be inserted, namely,-

"(4) Every Member of the Council shall,

(a) maintain proper sanitation, water supply and street lighting in the Ward.

(b) ensure 100% Households and commercial establishments in the ward segregate the waste and handover to person/agency authorized by the Municipality.

(c) ensure 100% removal of encroachments on Government/ Municipal lands in the ward

(d) ensure no unauthorized constructions in the ward.

(e) develop and maintenance of Parks and play grounds in the ward.

(f) ensure construction of Rain Water Harvesting Structures in the ward.

(g) ensure proper tree plantation, survival and maintain Green coverage in the Ward."

(5) in section 343-L, for the words "three months and with fine", the following shall be substituted, namely,-

"three years and with fine which may be extended up to Rupees twenty thousand.".

(6) in Schedule I, after Rule I, the following proviso shall be added, namely,-

"Provided that if the Chairperson fails to convene two meetings of the Council consecutively within a period of two months from the date of last meeting held, the Government may, by notification in Andhra Pradesh Gazette remove the Chairperson who in his/her opinion wilfully omits to convene the Council meeting after giving reasonable opportunity for his/her explanation.".

Repeal of Ordinance No. 3 of 2020.

4. The Andhra Pradesh Municipal Laws (Amendment) Ordinance, 2020 is hereby repealed.

## STATEMENT OF OBJECTS AND REASONS

The proposal is to amend the Municipal Corporations Act, 1955 (Act II 1956) and the Andhra Pradesh Municipalities Act, 1965 (Act No. 6 of 1965).

The 74thConstitutional Amendment Act provided a constitutional status to the Urban Local Bodies (Municipal Corporations, Municipalities & Nagarapanchayats) in India through insertion of Article 243P to 243 ZG to part IX A of Constitution of India. Accordingly, the State of Andhra Pradesh in the year 1994 has amended the Municipal Laws (Municipal Corporations Act. 1955 & the AP Municipalities Act, 1965) vide Act No. 17 of 1994. The Acts provide for Constitution of 3 tier system viz., Transitional Areas (Nagarapanchayats), Smaller Urban Areas (Municipalities) and Larger Urban Areas (Municipal Corporations) with required powers and functions contained in Twelth Schedule of the Constitution of India. Municipalities are responsible for preparation of plans and execution for Economic Development and Social Justice related to 18 items listed in Twelfth Schedule.

In order to improve the Administration and service delivery in efficient manner of Municipal Administration system in the State and to impart more responsibility and accountability in Municipal Administration and also Urban Local Body elections, it is felt that the existing Municipal Acts viz., the Municipal Corporation Act, 1955 and the AP Municipalities Act, 1965 shall be more strengthened by making certain amendments suitable to the existing provisions of the Acts.

The Commissioner, State Election Commission in letter dt.06.09.2017, has requested to reduce the election period from the existing 27 days to 20 days for both Municipal Corporations and Municipalities / Nagar Panchayats by making necessary amendments to the existing provisions of the Municipal Corporations, Act, 1955 and the Andhra Pradesh Municipalities (Conduct of Election of Members) Rules, 2005, as the case may be.

The Commissioner & Director of Municipal Administration, Guntur has been proposed to consider for making amendments/insertions to the existing Sections viz., (i) Sections 20-A, 23(1) (b), 33 (a), 33 (b). 33 (c). 33(d), 40(1), 88(c), 117-A, 117-B, 607 of the Municipal Corporations Act, 1955 and ii) Section 15-A, 16, 47, 53, 343-L & Schedule I of the A.P. Municipalities Act, 1965 in the interest of administration, improvements of delivery system and effective regulation etc.

Further, in order to limit the election expenditure and also to condense the number of days the Model Code of Conduct is enforced, it is considered to reduce the total period for conduct of elections to the Municipal Corporations from 27 days to 18 days (including 3 days counting period) duly amending necessary provisions of the Municipal Corporations Act, 1955.

Accordingly, it has been decided to amend the Municipal Corporations Act, 1955 (Act II 1956) and the Andhra Pradesh Municipalities Act, 1965 (Act No. 6 of 1965) suitably.

As the Legislature was not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Municipal Laws (Amendment) Ordinance, 2020 (A. P. Ordinance No. 3 of 2020) was promulgated by the Governor on the 1st March, 2020 which was published in Andhra Pradesh Gazette dated. 2nd March, 2020.

The Bill seeks to replace the said Ordinance and to give effect to the above decision.

**B. SATYANARAYANA,**

MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND

URBAN DEVELOPMENT DEPARTMENT.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2020, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**B.SATYANARAYANA**

MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT DEPARTMENT

**P. BALAKRISHNAMACHARYULU,**

Secretary to State Legislature.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2020, జూన్ 16వ తేదీన ప్రవేశపెట్టబడినది.

### 2020లోని 9వ శాసనసభ బిల్లు

**పురపాలక కార్పొరేషన్ల చట్టము,1955ను మరియు ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము, 1965ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై ఒకటవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనముల (సవరణ) చట్టము, 2020 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, 2020 మార్చి, 2వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

1956లో IIవ చట్టమునకు సవరణ.

2. పురపాలక కార్పొరేషన్ల చట్టము, 1955లో,-

(1) 20-ఏ పరిచ్ఛేదమునకు ఈ క్రింది వినాయింపును చేర్చవలెను, అదేదనగా,-

"అయితే అట్టి దోషస్థాపన చేయబడిన వ్యక్తి అప్పటికే ఎన్నికకాబడినట్లయితే అతను పదవి నుండి విరమించవలెను.".

(2) 23వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లో ఖండము (బి) తరువాత ఈ క్రింది ఖండమును చొప్పించవలెను, అదేదనగా,-

"(బిబి) ఈ చట్టములో ఏవేని ఇతర నిబంధనలు ఉన్నప్పటికీ, వార్డు సభ్యుడు ఈ చట్టములో నిబంధించిన కృత్యములను నిర్వర్తించుటలో లేదా విధులను నిర్వహించుటలో విఫలమైనచో మరియు ప్రభుత్వ ఉత్తరువులను వదిలివేసినా లేదా అమలు చేయుటకు నిరాకరించినచో."

(3) 33వ పరిచ్ఛేదములో ఖండములు (ఎ)(బి) (సి) మరియు (డి)లకు బదులుగా ఈ క్రింది వాటిని ఉంచవలెను, అవేవనగా,-

"(ఎ) ఈ పరిచ్ఛేదము క్రింద మొదట పేర్కొనిన అధిసూచన ప్రచురణ తేదీ తరువాత మూడవ రోజుకు ముందు కాకుండా మరియు ఆరవ రోజు దాటకుండా, అది ప్రభుత్వ సెలవు దినము అయిననూ లేక కాకపోయిననూ, నామినేషన్లు వేయడానికి అది ఆఖరు తేదీ కావలెను;

(బి) నామినేషన్లు వేయడానికి ఆఖరు తేదీకి వెనువెంటనే వచ్చు దినము, అది ప్రభుత్వ సెలవు దినము అయిననూ లేక కాకపోయిననూ, నామినేషన్ల పరిశీలన తేదీగా ఉండవలెను;

(సి) నామినేషన్ల పరిశీలన తేదీ తరువాత రెండవ రోజుకు ముందు కాకుండా వచ్చు దినము, అది ప్రభుత్వ సెలవు దినము అయిననూ లేక కాకపోయిననూ, అభ్యర్థిత్వముల ఉపసంహరణకు అది ఆఖరు తేదీ కావలెను; మరియు

(డి) అభ్యర్థిత్వముల ఉపసంహరణకు ఆఖరు తేదీ తరువాత ఏడవ రోజుకంటే ముందుకాని తేదీ, అవసరమైనచో, అది ఎన్నిక జరుగు తేదీ లేదా తేదీలుగా ఉండవలెను."

(4) 40వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లో ప్రస్తుతం ఉన్న వినాయింపును వదలివేయవలెను.

(5) 88వ పరిచ్ఛేదములో ఖండము(సి) తరువాత, ఈ క్రింది వినాయింపును చొప్పించవలెను, అదేదనగా,-

"అయితే, ఆఖరి సమావేశమును నిర్వహించిన తేదీ నుండి ఆరు నెలల కాలావధి లోగా వరుసగా, రెండు సర్వసభ్య సమావేశములను నిర్వహించుటకు కార్పొరేషన్ మేయర్ విఫలమైనచో అతను/ఆమె సర్వసభ్య సమావేశము నిర్వహించుటను ఉద్దేశపూర్వకంగా మానివేసినాడని ప్రభుత్వం భావించినప్పుడు అతను/ఆమె సంజాయిషీ ఇచ్చుటకు తగిన అవకాశమును ఇచ్చిన తరువాత ఆంధ్రప్రదేశ్ గెజిట్‌లో అధిసూచన ద్వారా సదరు మేయర్‌ను ప్రభుత్వము తొలగించవచ్చును.".

(6) 117వ పరిచ్ఛేదము తరువాత ఈ క్రింది క్రొత్త పరిచ్ఛేదములను చేర్చవలెను, అవేవనగా,-

"117-ఏ. కార్పొరేషన్ మేయర్ కృత్యములు:

ఈ చట్టములో ఏవేని ఇతర నిబంధనలు ఉన్నప్పటికీ, కార్పొరేషన్ మేయర్ ఈ క్రింది కృత్యములను నిర్వర్తించవలెను:-

(ఎ) తగిన పారిశుద్ధ్యాన్ని, నీటి సరఫరాను, వీధి దీపాలను నిర్వహించుట మరియు ఘన మరియు ద్రవ వ్యర్థ పదార్థాలను శాస్త్రీయ పద్ధతిలో ప్రాసెస్ చేసి పరిష్కరించుట.

(బి) కార్పొరేషన్‌లోని 100శాతం కుటుంబాలు మరియు వ్యాపార సంస్థలు వ్యర్థాలను వేరుచేసి మరియు కార్పొరేషన్‌చే అధికారం ఈయబడిన వ్యక్తి/ఏజెన్సీకి అందజేసేలా చూడడం.

(సి) కార్పొరేషన్‌లోని ప్రభుత్వ/పురపాలక భూములలో ఆక్రమణలను 100 శాతం తొలగించేలా చూడడం.

(డి) కార్పొరేషన్‌లో అనధీకృత నిర్మాణాలు లేకుండా చూడడం.

(ఇ) ఉద్యానవనాలు మరియు ఆట స్థలాలను అభివృద్ధి చేయుట మరియు నిర్వహించుట.

(ఎఫ్) కార్పొరేషన్‌లో వర్షపు నీటి ఇంకుడు గుంటలను నిర్మించేటట్లు చూడడం.

(జి) కార్పొరేషన్‌లో, తగిన విధంగా చెట్లను పెంచి అవి మనుగడ సాగించేలా చూడడం మరియు గ్రీన్ కవరేజీని నిర్వహించుట.

117-బి. కార్పొరేషన్ వార్డు సభ్యుని కృత్యములు:

ఈ చట్టములో ఏవేని ఇతర నిబంధనలు ఉన్నప్పటికీ వార్డు సభ్యుడు వార్డులో ఈ క్రింది కృత్యములను నిర్వర్తించవలెను:-

(ఎ) తగిన పారిశుద్ధ్యాన్ని, నీటి సరఫరాను, వీధి దీపాలను నిర్వహించుట.

(బి) వార్డుల్లోని 100 శాతం కుటుంబాలు మరియు వ్యాపార సంస్థలు వ్యర్థాలను వేరుచేసి మరియు కార్పొరేషన్‌చే అధికారం ఈయబడిన వ్యక్తి/ఏజెన్సీకి అందజేసేలా చూడడం.

(సి) కార్పొరేషన్ వార్డులోని ప్రభుత్వ/పురపాలక భూములలో ఆక్రమణలను 100 శాతం తొలగించేలా చూడడం.

(డి) వార్డులో అనధీకృత నిర్మాణాలు లేకుండా చూడడం.

(ఇ) ఉద్యానవనాలు మరియు ఆట స్థలాలను అభివృద్ధి చేయుట మరియు నిర్వహించుట.

(ఎఫ్) వార్డులో వర్షపు నీటి ఇంకుడు గుంటలను నిర్మించేటట్లు చూడడం.

(జి) వార్డులో తగిన విధంగా చెట్లను పెంచి అవి మనుగడ సాగించేలా చూడడం మరియు గ్రీన్ కవరేజీని నిర్వహించుట.

(7) 607వ పరిచ్ఛేదములో "మూడు నెలలు మరియు జరిమానాతో" అను పదములకు బదులుగా ఈ క్రింది వాటిని ఉంచవలెను, అవేవనగా,-

"మూడు సంవత్సరముల వరకు మరియు ఇరువదిఐదు వేల రూపాయల వరకు పొడిగించదగు జరిమానాతో శిక్షింపబడవలెను.".

3. ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము, 1965లో,- 1965లో 6వ చట్టమునకు సవరణ.

(1) 15-ఏ పరిచ్ఛేదమునకు ఈ క్రింది వినాయింపును చేర్చవలెను, అదేదనగా,-

"అయితే, అట్టి దోషస్థాపన చేయబడిన వ్యక్తి అప్పటికే ఎన్నికకాబడినట్లయితే, అతను పదవి నుండి విరమించవలెను.".

(2) 16వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లో ఖండము (ఎఎ) తరువాత ఈ క్రింది ఖండమును చొప్పించవలెను, అదేదనగా,-

"(ఎఎఎ) ఈ చట్టములో ఏవేని ఇతర నిబంధనలు ఉన్నప్పటికీ, వార్డు సభ్యుడు ఈ చట్టములో నిబంధించిన కృత్యములను నిర్వర్తించుటలో లేదా విధులను నిర్వహించుటలో విఫలమైనచో మరియు ప్రభుత్వ ఉత్తరువులను వదిలివేసినా లేదా అమలు చేయుటకు నిరాకరించినచో."

(3) 47వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లో ఖండము (డి) తరువాత ఈ క్రింది ఖండమును చేర్చవలెను, అదేదనగా,-

"(ఇ) ఈ చట్టములో ఏవేని ఇతర నిబంధనలు ఉన్నప్పటికీ, ఛైర్‌పర్సన్ పురపాలికలో ఈ క్రింది కృత్యములను నిర్వర్తించవలెను-

(i) తగిన పారిశుద్ధ్యాన్ని, నీటి సరఫరాను, వీధి దీపాలను నిర్వహించుట మరియు ఘన మరియు ద్రవ వ్యర్థ పదార్థాలను శాస్త్రీయ పద్ధతిలో ప్రాసెస్ చేసి పరిష్కరించుట.

(ii) కార్పొరేషన్ లోని 100 శాతం కుటుంబాలు మరియు వ్యాపార సంస్థలు వ్యర్థాలను వేరుచేసి మరియు పురపాలికచే అధికారం ఈయబడిన వ్యక్తి/ఏజెన్సీకి అందజేసేలా చూడడం.

(iii) పురపాలికలోని ప్రభుత్వ/పురపాలక భూములలో ఆక్రమణలను 100 శాతం తొలగించేలా చూడడం.

(iv) పురపాలికలో అనధికృత నిర్మాణాలు లేకుండా చూడడం.

(v) పురపాలికలో ఉద్యానవనాలు మరియు ఆట స్థలాలను అభివృద్ధి చేయుట మరియు నిర్వహించుట.

(vi) పురపాలికలో వర్షపు నీటి ఇంకుడు గుంటలను నిర్మించేటట్లు చూడడం.

(vii) పురపాలికలో తగిన విధంగా చెట్లను పెంచి అవి మనుగడ సాగించేలా చూడడం మరియు గ్రీన్ కవరేజీని నిర్వహించుట.

(4) 53వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) తరువాత ఈ క్రింది కొత్త ఉప-పరిచ్ఛేదమును చొప్పించవలెను, అదేదనగా,-

"(4) కౌన్సిల్‌లోని ప్రతి సభ్యుడు,

(ఎ) వార్డులో తగిన పారిశుద్ధ్యాన్ని, నీటి సరఫరాను మరియు వీధి దీపాలను నిర్వహించుట.

(బి) వార్డులోని 100 శాతం కుటుంబాలు మరియు వ్యాపార సంస్థలు వ్యర్థాలను వేరుచేసి మరియు పురపాలికచే అధికారం ఈయబడిన వ్యక్తి/ఏజెన్సీకి అందజేసేలా చూడడం.

(సి) వార్డులోని ప్రభుత్వ/పురపాలక భూములలో ఆక్రమణలను 100 శాతం తొలగించేలా చూడడం,

(డి) వార్డులో అనధికృత నిర్మాణాలు లేకుండా చూడడం.

(ఇ) వార్డులో ఉద్యానవనాలు మరియు ఆట స్థలాలను అభివృద్ధిచేయుట మరియు నిర్వహించుట.

(ఎఫ్) వార్డులో వర్షపు నీటి ఇంకుడు గుంటలను నిర్మించేటట్లు చూడడం.

(జి) వార్డులో తగిన విధంగా చెట్లను పెంచి అవి మనుగడ సాగించేలా చూడడం మరియు గ్రీన్ కవరేజీని నిర్వహించుట."

(5) 343-ఎల్ పరిచ్ఛేదములో "మూడు నెలలు మరియు జరిమానాతో" అను పదములకు బదులుగా ఈ క్రింది వాటిని చేర్చవలెను, అవేవనగా,-

"మూడు సంవత్సరముల వరకు మరియు ఇరువది వేల రూపాయల వరకు పొడిగించదగు జరిమానాతో శిక్షింపబడవలెను.".

(6) Iవ అనుసూచిలో Iవ నియమము తరువాత ఈ క్రింది వినాయింపును చేర్చవలెను, అదేదనగా,-

"అయితే, ఛైర్‌పర్సన్, ఆఖరి సమావేశమును నిర్వహించిన తేదీ నుండి రెండు నెలల కాలావధిలోగా వరుసగా, రెండు కౌన్సిల్ సమావేశములను నిర్వహించుటకు విఫలమైనచో, ప్రభుత్వం, అతను/ఆమె కౌన్సిల్ సమావేశము నిర్వహించుటను ఉద్దేశపూర్వకంగా మానివేసినారని ప్రభుత్వం భావించినప్పుడు, అతను/ఆమె సంజాయిషి ఇచ్చుటకు తగిన అవకాశము ఇచ్చిన తరువాత ఆంధ్రప్రదేశ్ గెజెట్‌లో అధిసూచన ద్వారా సదరు ఛైర్‌పర్సన్‌ను ప్రభుత్వము తొలగించవచ్చును.".

4. ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనముల (సవరణ) అధ్యాదేశము, 2020 ఇందు మూలముగా రద్దు చేయబడినది. 2020లోని 3వ అధ్యాదేశము రద్దు.

## ఉద్దేశాలు-కారణాలు

పురపాలక కార్పొరేషనుల చట్టము, 1955 (1956లోని II వ చట్టము) మరియు ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము, 1965 (1965లోని 6వ చట్టము)ను సవరించుటకైన ప్రతిపాదన ఇది.

భారత సంవిధానపు భాగము IX-ఏకు అనుచ్ఛేదములను 243పి నుండి 243 జెడ్‌జి వరకు చొప్పించడం ద్వారా సంవిధానపు 74వ సవరణ చట్టము, భారతదేశములోని పట్టణ స్థానిక సంస్థల (పురపాలక కార్పొరేషనులు, పురపాలికలు మరియు నగర పంచాయతీలు)కు సంవిధానపరమైన హోదాను సమకూర్చడం జరిగింది. తదనుసారంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము 1994లోని 17వ చట్టము ద్వారా, 1994వ సంవత్సరములో పురపాలక శాసనముల(పురపాలక కార్పొరేషనుల చట్టము, 1955 మరియు ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము, 1965)లకు సవరణలు చేసింది. సదరు చట్టములు, భారత సంవిధానపు పన్నెండవ అనుసూచిలో గల అవశ్యకమైన అధికారములు మరియు కృత్యములతో, 3 అంచెల విధానమును అనగా పరివర్తన కాలిక ప్రాంతములు (నగర పంచాయతీలు), చిన్న తరహా పట్టణ ప్రాంతములు (పురపాలికలు) మరియు పెద్దతరహా పట్టణ ప్రాంతములు (పురపాలక కార్పొరేషనులు) సమకూర్చడానికి వీలు కలిగించింది. పన్నెండవ అనుసూచిలోని జాబితాలో చేర్చబడిన 18 అంశములకు సంబంధించి ఆర్థిక అభివృద్ధి మరియు సామాజిక న్యాయము విషయములో ప్రణాళికల తయారీ మరియు వాటి నిర్వహణ బాధ్యత పురపాలికలకు అప్పగించడం జరిగింది.

రాష్ట్రంలోని పురపాలక పరిపాలన మరియు పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా మరింత బాధ్యత మరియు జవాబుదారీతనమును కలిగించి మరియు సమర్థవంతంగా పరిపాలనను మెరుగుపరచి మరియు సేవలను సత్వరంగా సమకూర్చేందుకును, ప్రస్తుతమున్న పురపాలక చట్టములు అనగా పురపాలక కార్పొరేషనుల చట్టము, 1955 మరియు ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము, 1965లను మరింత పటిష్టవంతంగా చేయుటకు సదరు చట్టములకు సవరణలు చేస్తూ ప్రస్తుతమున్న నిబంధనలను కఠినతరము చేయవలసిన అవసరము గలదని భావించడం జరిగింది.

పురపాలక కార్పొరేషనుల చట్టము, 1955 మరియు సందర్భానుసారముగా ఆంధ్రప్రదేశ్ పురపాలికల (సభ్యుల ఎన్నికల నిర్వహణ) నియమావళి, 2005 యొక్క ప్రస్తుతమున్న నిబంధనలకు అవసరమైన సవరణలు చేయడం ద్వారా, పురపాలక కార్పొరేషనులు మరియు పురపాలికలు/నగర పంచాయతీలు రెండింటికి జరిగే ఎన్నికల కాలావధిని ప్రస్తుతమున్న 27 దినములను 20 దినములకు కుదించవలసినదని రాష్ట్ర ఎన్నికల కమీషన్, కమీషనరు 6-9-2017 తేదీగల తన లేఖలో కోరడం జరిగింది.

(i) పురపాలక కార్పొరేషనుల చట్టము, 1955లోని పరిచ్ఛేదములు 20-ఏ, 23(1)(బి), 33(ఎ), 33(బి), 33(సి), 33(డి), 40(1), 88(సి), 117-ఏ, 117-బీ, 607 మరియు (ii) ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము, 1965 యొక్క పరిచ్ఛేదములు 15-ఏ, 16, 47, 53, 343-ఎల్ మరియు అనుసూచి-I, లను పరిపాలన హితము దృష్ట్యాను, బట్వాడా విధానమునకు

మెరుగులుదిద్ది సమర్ధవంతముగా జరిగేటట్లు చేయడానికిని సవరణలు/చొప్పించుటలు చేయుటను పరిశీలించవలసినదిగా, గుంటూరులోని పురపాలక పరిపాలన కమీషనరు మరియు డైరెక్టరు ప్రతిపాదన పంపడం జరిగింది.

అంతేకాక, ఎన్నికల వ్యయ పరిమితిని తగ్గించేందుకును, మరియు విధించబడిన ఎన్నికల నిబంధనావళి దినముల సంఖ్యను (ఓట్ల లెక్కింపు కాలావధి 3 దినములతో సహా) 27 దినముల నుండి 18 దినములకు తగ్గించవలసిన అవసరముగలదని భావించి, తదనుసారంగా పురపాలక కార్పొరేషనుల చట్టము, 1955 యొక్క నిబంధనలను తగు రీతిగా సవరించవలెనని భావించడం జరిగింది.

తదనుసారంగా, పురపాలక కార్పొరేషనుల చట్టము, 1955 (1956లోని IIవ చట్టము) మరియు ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము, 1965 (1965లోని 6వ చట్టము)ను తగు రీతిగా సవరించడానికి నిర్ణయించడమైనది.

రాష్ట్ర శాసనమండలి నిరవధికంగా ప్రొరోగ్ చేయబడి, అప్పట్లో సమావేశములో లేనందుననూ, పై నిర్ణయమును వెంటనే అమలు చేయవలసినదని నిర్ణయించబడినందుననూ, గవర్నరు ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనముల (సవరణ) అధ్యాదేశము, 2020 (2020లోని 3వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను 2020, మార్చి 1వ తేదీన జారీచేయడం జరిగింది. దానిని 2020, మార్చి 2వ తేదీగల ఆంధ్రప్రదేశ్ గెజెటులో ప్రచురించడం కూడా జరిగింది.

ఈ బిల్లు, సదరు అధ్యాదేశముస్థానే ప్రవేశపెట్టబడి, పై నిర్ణయమును అమలు చేయుటకు ఉద్దేశిస్తున్నది.

బొత్స సత్యనారాయణ
పురపాలక పరిపాలన మరియు
పట్టణాభివృద్ధి శాఖమంత్రి

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనములు (సవరణ) బిల్లు, 2020ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

బొత్స సత్యనారాయణ
పురపాలక పరిపాలన మరియు
పట్టణాభివృద్ధి శాఖమంత్రి

A.P. LEGISLATURE
LIBRARY
- 9 JUL 2020
VELAGAPUDI

పి. బాలకృష్ణమాచార్యులు,
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.